SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 839 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | సోమవారం 29-06-2026

## ముందు మీ చరిత్రేంటో చూసుకోండి...

అఖిలేశ్ యాదవ్ కు సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్




- అయోధ్యను అద్వితీయ పవిత్ర నగరంగా తీర్చిదిద్దుతామన్న అఖిలేశ్ యాదవ్
- తీవ్రంగా స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- రామభక్తులపై కాల్పులు జరిపిన చరిత్ర మీదేనంటూ గత ఎస్పీ ప్రభుత్వంపై విమర్శలు
- శ్మశానాల గోడలకు బదులు ఆలయాలకు నిధులు కేటాయిస్తున్నామని వ్యాఖ్య
- అయోధ్యతో పాటు మథుర, శ్రీకృష్ణ జన్మభూమిపైనా మాట్లాడాలని సవాల్

## రూ.13 వేల కోట్లతో వ్యాక్యూమ్ రోడ్ల నిర్మాణం..

## నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన!

పేదల ఇళ్లకు రూ.5 లక్షల సాయం.. ప్రతి గ్రామంలో 30-40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.

- నల్గొండ జిల్లా కనగల్ వేదికగా వ్యాక్యూమ్ రోడ్ల పైలట్ ప్రాజెక్ట్ ప్లాన్‌ను ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి.
- పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని సీఎం ధ్వజం.
- పేదల ఇళ్లకు రూ.5 లక్షల సాయం.. ప్రతి గ్రామంలో 30 నుంచి 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడి.
- నల్గొండ కార్పొరేషన్‌లో రూ.83 కోట్లతో తొలిదశ తాగునీటి శుద్ధీకరణ ప్రాజెక్టు పనులకు భూమిపూజ.




హైదరాబాద్ :

: తెలంగాణ రాష్ట్రంలో రహదారుల నిర్వ హణకు మంచి రోజులు రానున్నాయి. సుమారు రూ.13 వేల కోట్లతో ఆర్‌డబీ చేపట్ట నున్న హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేడు శ్రీకారం చుట్ట నున్నారు. నల్గొండ జిల్లా కనగల్ వేదికగా హ్యామ్ రోడ్ల పైలాన్‌ను సీఎం ఆవి ష్కరించ నున్నారు. అనంతరం జిల్లా లోని పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎన్ జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే బహి రంగ సభలో ఆయన పాల్గొంటారు. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారు : సీఎం**

కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు శాశ్వ తంగా బహిష్కరించారని సీఎం తెలి పారు.

## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత




- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన

హైదరాబాద్ :

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌పై జరుగు తున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధి ంచారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవి ష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

## శ్రీవారి సేవలో అనంత్ అంబానీ.. టీటీడీకి రూ.27.5 కోట్ల భారీ విరాళం



తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని - దర్శించుకున్న అనంత్ అంబానీ

టీటీడీకి రూ.27.5 కోట్లతో 25 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ప్రకటన

బస్సుల నిర్వహణ, డ్రైవర్ల జీతాలు కూడా తామే భరిస్తామని వెల్లడి

ఢిల్లీ :

ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ నేడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీకి భారీ విరాళం ప్రకటించారు. తిరుమల ఘాట్ రోడ్లలో పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రూ.27.5 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇవాళ తెల్లవారుజామున ఆలయానికి - మిగతా 2 లో

## కువైట్, బహ్రెయిన్‌లపై విరుచుకుపడిన ఇరాన్.. ట్రంప్ హెచ్చరికతో యుద్ధ మేఘాలు!



- అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- కువైట్, బహ్రెయిన్ లక్ష్యంగా డ్రోన్ల ప్రయోగం
- ఇరాన్ ఉనికిని తుడిచేస్తామన్న డొనాల్డ్ ట్రంప్
- ప్రాంతీయ శాంతి ఒప్పందానికి తీవ్ర విఘాతం

ఢిల్లీ :

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత తీవ్రరూపం దాల్చాయి. తమ భూభాగంపై అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సంచలన చర్యకు పూనుకుంది. కువైట్, బహ్రెయిన్ దేశాలలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బలగాలు ఆదివారం క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ఈ ఆకస్మిక పరిణామంతో ఆ ప్రాంతంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా పక్కకుపోయి, ఉభయ దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం మొదలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## ప్రభుత్వ బడుల్లో స్మార్ట్ కిచెన్లు

- జగన్ ఆరోపణలపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు



- స్మార్ట్ కిచెన్లపై రాజకీయ విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- వేతనాలపై ఆరోపణలు నిరాధారమన్న మంత్రి లోకేశ్
- రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్ల విస్తరణతో వేలాది మందికి ఉపాధి

అమరావతి :

: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రత, నాణ్యత, రుచితో కూడిన మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్లపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖం డించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో విమర్శించడం తగదని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా పేద విద్యార్థులకు

## సంతానం భారం కాదు, సంపద

## - పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి

- రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా పల్స్ పోలియో కార్యక్రమం
- చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- పరిస్థితులు మారాయి - ఇప్పుడు సంతానం భారం కాదు సంపదన్న సీఎం
- అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు
- ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు




అమరావతి :

: జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఉత్సా హంగా సాగింది. రైల్వేస్టేషన్లు, బస్టా ండ్లు, విమానాశ్రయాలు, మార్కెట్లు వంటి రద్దీ ప్రదేశాల్లో పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు , అధికారులు పాల్గొని చిన్నారు లకు పోలియో చుక్కలు వేశారు. ఈ క్రమం లోనే తన క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు సీఎం చంద్రబాబు పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కు టుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యా యంగా మాట్లాడారు.

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సీఎం చంద్రబాబు**

పిల్లలను ఎత్తుకుని చంద్రబాబు కొంత సేపు ఆడించారు.



## పేద పిల్లలకు మంచి భోజనం పెడుతుంటే ఏడుపా?..

ఇలా అయితే ఎలా జగన్ గారు?: మంత్రి లోకేశ్

- స్మార్ట్ కిచెన్లపై జగన్ ఆరోపణలను ఖండించిన మంత్రి లోకేశ్
- ఉన్నవారి ఉపాధికి ఢోకా లేకుండానే అదనపు ఉద్యోగాలు కల్పిస్తున్నామని వెల్లడి
- కుక్-కమ్-హెల్పర్ల వేతన బకాయిల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టీకరణ
- పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యమని వివరణ
- పేదల సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శ

అమరావతి :

ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్ల వ్యవహారంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఎవరి ఉపాధి పోదని, పైగా కొత్త ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు రుచి, శుచితో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఉపాధి కల్పనపై మాట్లాడుతూ.. "వైఎస్సార్ కడప జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు స్మార్ట్ కిచెన్లు ప్రారంభించాం. వాటి పరిధిలోని 233 మంది కుక్-కమ్-హెల్పర్లు యథావిధిగా తమ విధుల్లో కొన సాగుతున్నారు. త్వరలో జిల్లాలో ఏర్పాటు చేయబోయే మరో 33 స్మార్ట్ కిచెన్ల వల్ల కూడా ఏ ఒక్కరి ఉపాధికీ నష్టం వాటిల్లదు. పైగా, ఈ కిచెన్ల నిర్వహణ ద్వారా స్వయంశక్తి సంఘాల మహిళలకు అదనంగా - మిగతా 2 లో

## 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..

## మోదీకి అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన సీషెల్స్

- ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం
- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం
- పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం
- సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత
- మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని




ఢిల్లీ :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది.

## అమరావతిపై వైసీపీ కక్షగట్టింది: మంత్రి నాదెండ్ల మనోహర్



- అమరావతిపై వైసీపీ కక్షగట్టిందన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి పాల్పడ్డారని ఆరోపణ
- అమరావతిలో పనులు వేగవంతం కావడంతో ఓర్వలేకపోతున్నారన్న నాదెండ్ల
- రాజధానిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపణ

అమరావతి :

రాష్ట్ర రాజధాని అమరావతిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి వ్యవహరిస్తోందని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దాడులకు తెగబడుతోందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం రాజధాని ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉందని, రైతులపైకి దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడం వారి కుట్రపూరిత వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

వైద్యాధికారులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ రాహుల్



**ప్యాపిలి, జూన్ 28 (సీమ కిరణం న్యూస్):** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ప్యాపిలి వైద్యాధికారులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ రాహుల్ సూచించారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక పిహెచ్సిలో వైద్యాధికారులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మండలంలోని వివిధ పోలియో కేంద్రాలలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోలియో చుక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది , అంగనవాడి టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

## చెరుకులపాడు గ్రామంలో భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహరం వేడుకలు

కులమతాలకు అతీతంగా పాల్గొన్న గ్రామ ప్రజలు







**వెల్దుర్తి, జూన్ 27, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామంలో మొహరం వేడుకలు శనివారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ముగిశాయి. గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని మొహరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అనంతరం గ్రామ వీధుల గుండా శోభాయాత్రను వైభవంగా చేపట్టారు. శోభాయాత్రలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిని చాటుకున్నారు. వేడుకల సందర్భంగా గ్రామంలో భక్తి, ఐకమత్యం, సోదరభావం వెల్లివిరిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పెద్దలు, నిర్వాహకులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మొహరం వేడుకలను గ్రామ ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.

## వెల్దుర్తిలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

0-5 ఏళ్ల చిన్నారులకు పోలియో చుక్కలు





**వెల్దుర్తి, జూన్ 28, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో కేంద్రాల్లో 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. "రెండు చుక్కలు -- నిండుజీవితానికి రక్షణ" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ బాలచంద్రరెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ మంజుల, హెల్త్ సూపర్వైజర్ నాగరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రేణుక, సుజాత, హెల్పర్లు శారదమ్మ, గంగావతి, ఏఎన్ఎం శోభారాణి, ఆశా కార్యకర్తలు విజయకుమారి, చంద్రమ్మతో పాటు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్

ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి

రస్ తనూరా తీరంలో ఆదివారం ఉదయం ఈ ఘటన

ప్రమాద కారణాలపై సౌదీ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశం

మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ సంతాపం

సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శుక్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహంలో ప్రతిభావంతులైన విద్యార్థినీల సత్కారం

విద్యార్థినీల ప్రతిభకు నగదు బహుమతులు

అందజేసిన పారిశ్రామికవేత్త తిరివీధి శేషుబాబు



**వెల్దుర్తి, జూన్ 28, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో చదివి 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను ఆదివారం ఘనంగా సత్కరించారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త తిరివీధి శేషుబాబు, తన తల్లిదండ్రులు స్వర్గీయ తిరివీధి శేషఫణి, శాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలు జి. అశ్విని (570 మార్కులు), సుమశ్రీ (567), సురేఖ (564), జి. మనీషా (554) లకు నగదు బహుమతులు అందజేసి శాలువాలతో సన్మానించారు. వారి తల్లిదండ్రులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి బీసీ బాలికల వసతి గృహ అధికారిణి గిరిజాదేవి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థినీలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే లక్ష్యంతో మొదటి నుంచి నాలుగో స్థానం వరకు నగదు బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థినీలకు బోధించిన ట్యూటర్లను కూడా శాలువాలు, పూలమాలతో సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తిరివీధి శేషుబాబు, వారి కుటుంబ సభ్యులకు వసతి గృహం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ హరనాథ్ మాట్లాడుతూ, వసతి గృహాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ వసతి గృహంగా తీర్చిదిద్దేందుకు గిరిజాదేవి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. విద్యార్థినీలు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. హిందీ పండిట్ గఫూర్ మాట్లాడుతూ, రైతులు, రైతు కూలీలు, చిన్న వ్యాపారుల పిల్లలకు ఈ వసతి గృహం అండగా నిలుస్తోందన్నారు. విద్యార్థినీల అభివృద్ధికి కృషి చేస్తున్న గిరిజాదేవిని అభినందిస్తూ, గ్రామ ప్రజలందరూ ఆమెకు సహకరించాలని కోరారు. ప్రతిభను గుర్తించి నగదు బహుమతులతో విద్యార్థినీలను ప్రోత్సహించిన తిరివీధి శేషుబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ భాషా, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు హరి సింహ నాయుడు, స్వాములు, ట్యూటర్లు, విద్యార్థినీల తల్లిదండ్రులు, విద్యార్థినీలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# కనువిందుగా సాగిన ఒలింపిక్ డే రన్








ప్రజాప్రతినిధుల హల్‌చల్

క్రీడాకారుల్లో నూతనోత్సాహం



**కర్నూల్ స్పోర్ట్స్, జూన్ 28 (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలో ఆదివారం నిర్వహించిన ఒలింపిక్ డే రన్ కనువిందుగా సాగింది. ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, వైద్యులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో నగర ప్రధాన రహదారులు సందడిగా మారాయి. కార్యక్రమానికి ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ బాషా అధ్యక్షత వహించారు. ప్రత్యేక మేజిస్ట్రేట్ అనురాధ, మాజీ ఎంపీ టీ.జీ. వెంకటేష్, కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శమంతకమణి, ఏపీ ఎస్పీ డీఎస్పీ మహబూబ్ బాషా, 2 టౌన్ సీఐ శ్రీధర్, విద్యావేత్త డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి, గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు డాక్టర్ బి. శంకర్ శర్మ, ఆంకాలజిస్ట్ డాక్టర్ వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, హాకీ, రగ్బీ, సాఫ్ట్‌బాల్, పవర్‌లిఫ్టింగ్, మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్, షూటింగ్, జూడో, స్కేటింగ్, వాలీబాల్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, తైక్వాండో, హ్యాండ్‌బాల్, సైకిల్ పోలో, త్రోబాల్, యోగాసన, నెట్‌బాల్ తదితర జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ టీ.జీ. వెంకటేష్ మాట్లాడుతూ ఒలింపిక్స్ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రకటించి అభినందించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ క్రీడా సంఘాల ఐక్యతతో క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పిస్తోందని తెలిపారు. పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా క్రీడలను అభ్యసించాలని యువతకు సూచించారు. ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. నగరంలో సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర వేలాది మంది పాల్గొనడం తమకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఒలింపిక్ జ్యోతిని చేతబట్టి ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు రన్‌లో పాల్గొనగా, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఫ్రీ జోన్ తీర్పు.. 'జైల్ భరో'కు పిలుపు




1. 14 (ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు

2. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?14(ఎఫ్)ను రద్దు చేయాలని ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేయడంతో నాటి ముఖ్యమంత్రి రోశయ్య 2009, అక్టోబర్ 19న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

14(ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు.

ఉద్యమ తీవ్రతను గ్రహించిన రోశయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ 14(ఎఫ్)తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది.

దీని తర్వాత కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది.

1. హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు

2. ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేసీఆర్ హాజరయ్యారు. తర్వాత కేసీఆర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు

39. కింది వాక్యాలను పరిశీలించండి.

1. 1997, జనవరి 19న హైదరాబాద్‌లోని వివేకవర్ధిని కాలేజీ దగ్గర ఉన్న అశోక్ టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సదస్సు జరిగింది

2. ఈ సదస్సులో గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా %-% ఆకలి కేకల గానమా' గీతాన్ని పాడాడు

3. 1999, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది

సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

వివరణ : 1997, జనవరి 19న హైదరాబాద్ పుత్లీబౌలిలోని వివేకవర్ధిని కాలేజీ వద్ద ఉన్న అశోక టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సభ జరిగింది. ఈ సభ నిర్వాహకుడు %-% పాశం యాదగిరి.పోలీసులు హత్య చేసిన గులాం రసూల్ స్మారకార్థం ప్రతి సంవత్సరం సభ నిర్వహించాలనే ఉద్దేశంతో ఇక్కడ తెలంగాణ జర్నలిస్టులు ఫోరం ఫర్ ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సు కరపత్రం మొదటి వాక్యమే 'సొంత గడ్డపై పరాయి బిడ్డలుగా బతుకుతున్న సోదరుల ఆత్మగౌరవ ఉద్యమం' అని పేర్కొన్నారు.ఈ సదస్సులోనే గాదె ఇన్నయ్య 'దగాపడ్డ తెలంగాణ' పుస్తక తొలి సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ సదస్సులోనే గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల గానమా' గీతాన్ని ఆలపించారు. 1997, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు.

40. నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ అనే పాటను ఎవరు పాడారు? ఈ సభలో గద్దర్ మొదటిసారి నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ పాటను పాడారు

41. నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల్ల %-% నా తెలంగాణ నా తెలంగాణ పాటను ఏ సభలో పాడారు?

ఎ) సిద్దిపేట బి) సంగారెడ్డి

సి) కామారెడ్డి డి) భువనగిరి

వివరణ : 1997 ఆగస్టులో రచయితలు, ఉద్యోగులు కలిసి తెలంగాణపై సిద్దిపేట పట్టణంలో సదస్సు నిర్వహించారు.

ఈ సభ సమావేశంలోనే నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల్ల.. నా తెలంగాణ నా తెలంగాణ పాట పాడారు.

42. సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటిదాకా ప్రభుత్వం తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి

3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలి

4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములపై వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి

సి) 3 సరైనది డి) 1, 3, 4 సరైనవి

వివరణ : సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాలు

1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి

3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి. తెలంగాణ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సాగుకు ఉద్దేశించిన అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు తక్షణం నిధులు కేటాయించాలి

4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములకు వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్స్‌ను అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలను గిరిజన స్వయం ప్రాంతాలుగా ప్రకటిస్తూ చట్టం చేయాలి. 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపి గిరిజనేతరుల స్వాధీనంలోని గిరిజన భూములన్నీ వెంటనే గిరిజనులకు ఇప్పించాలి

5. తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను, రాజ్యహింసను తక్షణమే నిలిపివేయాలి. అన్ని రకాల పోలీసు బలగాలను తెలంగాణ గ్రామాల నుంచి తక్షణం వెనక్కి పంపించాలి.

6. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలపై నక్సలైట్లు అనే నెపంతో అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

7. ప్రభుత్వ రంగంలోని మూసివేయాలనుకున్న పరిశ్రమలకు, నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలకు అదనపు నిధులు కేటాయించి కార్మికులకు యాజమాన్యంలో, నిర్వహణలో భాగస్వామ్యం కల్పించాలి.

8. తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించాలి.

9. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును తెలంగాణ ప్రజల అవసరాలకే వినియోగించాలి

10. తెలంగాణలోని అన్ని రకాల పరిశ్రమల్లో, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల్లో స్థానికులనే నియమించాలి

11. తెలంగాణలో స్వయం ఉపాధి అవకాశాలను చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటు కోసం తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాలకు దామాషా పద్ధతిపై లైసెన్స్, రుణాలను ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి నేరుగా మంజూరు చేయాలి

12. మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భాషా, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

13. భాషాభివృద్ధిలో భాగంగా తెలంగాణలోని విద్యాసంస్థల్లో అధికార యంత్రాంగం పరిపాలనా రంగంలో, న్యాయవ్యవస్థలో, మీడియాలో తెలంగాణ ప్రజల భాషను ప్రవేశపెట్టాలి. తెలంగాణ ప్రాంతంవారే సభ్యులుగా ఉండే తెలంగాణ భాషాభివృద్ధి బోర్డును నెలకొల్పాలి.

14. తెలంగాణ ప్రాంతంలోని గిరిజన భాషలను క్రమపద్ధతిలో అభివృద్ధి చేయడానికి, లిపి లేని భాషలకు ప్రత్యేకమైన లిపిని తయారు

## ఎన్నికల వేళ స్టాక్ మార్కెట్ పతనం..కొద్దిసేపట్లోనే 4 లక్షల కోట్లు ఖతం

దేశీయ స్టాక్ మార్కెట్లోశుక్రవారం (ఏప్రిల్ 19న) షార్ప్ కరెక్షన్ కనిపించింది. మిడిల్ ఈస్ట్‌లో పెరుగుతున్న ఉద్రిక్తత, దేశంలో లోక్‌సభ ఎన్నికలు సహా పలు అంశాల ఒత్తిడుల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు నష్టాల్లో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో ఉదయం ఒక దశలో సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు పడిపోయి 72000 దిగువకు చేరగా, నిఫ్టీ కూడా 150 పాయింట్లు పతనమై 21800 స్థాయికి చేరుకుంది. దీంతో బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీలు వరుసగా 250, 705 పాయింట్లు కోల్పోయాయి. ఛానల్ ఫాలో అవ్వండిఈ క్రమంలో బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టెక్ సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉండగా, అపోలో హాస్పిటల్, , భారతి ఎయిర్‌టెల్, బ్యాంక్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉన్నాయి. ఐటీ, మెటల్, ఆటో, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో మార్కెట్‌లో గరిష్ట అమ్మకాలు నమోదవుతున్నాయి. ఫలితాల తర్వాత ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు 3 శాతం పడిపోయాయి.అంతకుముందు గురువారం సెన్సెక్స్ 454 పాయింట్లు నష్టపోయి 72,488 వద్ద ముగిసింది. ఏప్రిల్ 18న క్రితం సెషన్‌లో నమోదైన రూ. 393.38 లక్షల కోట్లతో పోలిస్తే ఈరోజు ఇన్వెస్టర్లు రూ. 4.18 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో మార్కెట్ విలువ రూ. 389 లక్షల కోట్లకు చేరుకుంది.




## రాణించిన ఇన్ఫోసిస్

### క్యూ4లో రూ.7,969 కోట్ల లాభం

### రూ.28 మధ్యంతర డివిడెండ్




న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సంస్థ రూ.7,969 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6,128 కోట్ల లాభంతో పోలిస్తే 30 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 1.3 శాతం ఎగబాకి రూ.37,441 కోట్ల నుంచి రూ.37,923 కోట్లకు చేరుకున్నది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయంలో వృద్ధి 1-3 శాతంగా ఉంటుందని తన గైడెన్స్‌లో పేర్కొంది.2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.1,53,670 కోట్ల ఆదాయంపై రూ.26,233 కోట్ల లాభాన్ని గడించింది. క్రితం ఏడాదిలో ఇది రూ.1,46,767 కోట్ల ఆదాయంపై రూ.24,095 కోట్ల లాభాన్ని నమోదు చేసుకున్నది.గతేడాది మొత్తానికి ప్రతిషేరుకు రూ.20 తుది డివిడెండ్‌తోపాటు ప్రత్యేక డివిడెండ్ కింద రూ.8 కేటాయించింది.జర్మనీకి చెందిన టెక్నాలజీ సంస్థఇన్-టెక్‌ను కొనుగోలు చేసింది. పూర్తిగా నగదు రూపంలో జరిగిన ఈ ఒప్పందం విలువ 450 మిలియన్ యూరోలు (రూ.4 వేల కోట్లు).కంపెనీ ఉద్యోగులు 7.5 శాతం తగ్గి 3,43,234 నుంచి 3,17,240కి తగ్గారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో 17.7 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నది.ప్రస్తుతం సంస్థ వద్ద 848 మిలియన్ డాలర్ల విలువైన నగదు నిల్వలు ఉన్నాయి. గతేడాది కంటే ఇది 11 శాతం అధికం.'వచ్చే ఆర్థిక సంవత్సరంలో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకునే అవకాశాలున్నాయి. ఇండస్ట్రీస్, ఆర్థిక సే వల విభాగాలకు పెరుగుతున్న డిమాం డే కారణం. తయారీ రంగం గతేడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేసుకోవచ్చును. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చులను తగ్గించుకోవడానికి అధిక ప్రాధాన్యతనిస్తాం.

## ఈవీ పాలసీ సమావేశానికి టెస్లా హాజరు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: భారతీయ నూతన విద్యుత్తు ఆధారిత వాహనాల విధానంపై గురువారం జరిగిన భాగస్వాముల సమావేశంలో టెస్లా సలహాదారు పాల్గొన్నారు. దేశంలో అమల్లోకి తేనున్న ఈ కొత్త ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ) పాలసీకి సంబంధించి మార్గదర్శకాల కోసం ఆటోమొబైల్ ఇండస్ట్రీ వర్గాల నుంచి కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలను తీసుకుంటున్నది. ఈ క్రమంలోనే ఆయా ఈవీల తయారీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతుండగా, టెస్లా తరఫున ఆ సంస్థ సలహాదారు (ది ఆసియా గ్రూప్) కూడా పాలుపంచుకున్నట్టు ఓ ఉన్నతాధికారి తెలిపారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్.. భారత్‌లో పర్యటిస్తున్న క్రమంలో ఇది ప్రాధాన్యతను సంతరించుకున్నది. కాగా, వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారీదారు విన్‌ఫాస్ట్ కూడా ఈ సమావేశానికి హాజరైంది. అలాగే మారుతీ సుజుకీ, హ్యుందా య్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా, స్కోడా ఆటో, ఫోక్స్‌వాగన్, రెనాల్ట్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీ కంపెనీల ప్రతినిధులూ హాజరైనట్టు సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ.. కొత్త ఈవీ పాలసీ వివరాలను ఆయా సంస్థల ప్రతినిధులకు తెలియపర్చింది. కాగా, ఈ నెల 22తో మొదలయ్యే వారంలో మస్క్, మరికొందరు టెస్లా ఉన్నతాధికారులు భారత్‌కు రానున్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరో అవార్డు




శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 18: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మరో అవార్డు వరించింది. తాజాగా 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అండ్ దక్షిణాసియా 2024' అవార్డును అందుకున్నది. జర్మనీకి చెందిన స్కైట్రాక్స్ ప్రతియేటా ఇచ్చే ఈ అవార్డుకు భారత్ నుంచి జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్(జీహెచ్ఐఏఎల్) ఎంపికైంది. ఈ నెల 17న జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన ప్యాసింజర్ టర్మినల్ ఎక్స్‌పో-2024లో ఈ అవార్డును జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్ సీఈవో ప్రదీప్ పణికర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగిందని, ముఖ్యంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేయనున్నట్లు ప్రకటించారు. విమానాశ్రయంలో పనిచేసే ఉద్యోగుల పనితీరు, స్నేహ పూర్వక, సమర్థత ఆధారంగా ఈ అవార్డుకు ఎంపికైంది. విమానాలకు సంబంధించిన సమాచారం అందించడంలో సిబ్బం ది చురుగ్గా వ్యవహరించడం, ముఖ్యంగా ఇమ్మిగ్రేషన్, సెక్యూరిటీ స్టాఫ్, షాప్స్, ఫుడ్ అండ్ బేవరేజస్ అవుట్‌లెట్లలో స్టాఫ్ పనితీరు మెరుగ్గావుండటం వల్లనే ఇది సాధ్యమైందని పణికర్ తెలిపారు.ఐదు ఎయిర్‌పోర్ట్‌లకు చోటుటాప్-100 బెస్ట్ విమానాశ్రయాల్లో దేశానికి చెందిన ఐదింటికి చోటు లభించిందని స్కైట్రాక్స్ విడుదల చేసిన జాబితాలో వెల్లడించింది. వీటిలో ఢిల్లీకి చెందిన ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి 36వ స్థానం వరించింది. అలాగే బెంగళూరు ఎయిర్‌పోర్ట్ 69వ స్థానం నుంచి 59వ స్థానానికి మెరుగుపరుచుకున్నది. అలాగే హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 61వ స్థానంలో నిలిచింది.

# ఇన్ఫీ లాభం రూ.7, 969 కోట్లు




ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికానికి (క్యూ4) ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 30 శాతం వృద్ధితో రూ.7,969 కోట్లకు చేరుకుంది...ఇన్ఫీ లాభం రూ.7, 969 కోట్లుక్యూ4లో 30 శాతం వృద్ధి నమోదురూ.37,923 కోట్లకు పెరిగిన ఆదాయం2024-25 ఆదాయ వృద్ధి అంచనా 1-3%ఒక్కో షేరుకు మొత్తం రూ.28 డివిడెండ్న్యూఢిల్లీ: ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరపు నాలుగో త్రైమాసికానికి (క్యూ4) ఇన్ఫోసిస్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 30 శాతం వృద్ధితో రూ.7,969 కోట్లకు చేరుకుంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఇదే త్రైమాసికానికి కంపెనీ లాభం రూ.6,128 కోట్లుగా ఉంది. కాగా, 2023-24 క్యూ4లో ఇన్ఫీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 1.3 శాతం పెరిగి రూ.37,923 కోట్లుగా నమోదైంది. 2022-23లో ఇదే కాలానికి రూ.37,441 కోట్ల ఆదాయం గడించింది. కంపెనీ నిర్వహణ లాభాల మార్జిన్ క్యూ4లో 20.1 శాతానికి తగ్గగా.. 2023-24 మొత్తానికి 20.7 శాతంగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఇన్ఫీ నికర లాభం 8.9 శాతం వృద్ధితో రూ.26,233 కోట్లకు చేరుకోగా.. ఆదాయం 4.7 శాతం పెరిగి రూ.1,53,670 కోట్లుగా నమోదైంది.

### 7.5 శాతం తగ్గిన ఉద్యోగులు

క్యూ3తో పోలిస్తే క్యూ4లో నికరంగా 5,423 మంది ఉద్యోగులు తగ్గారు. దాంతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఉద్యోగుల సంఖ్య వార్షిక ప్రాతిపదికన 7.5 శాతం (25,994 మంది) తగ్గి 3,17,240 మందికి పరిమితమైంది. ఇన్ఫోసిస్ వార్షిక ఉద్యోగుల సంఖ్య తగ్గడం గడిచిన 23 ఏళ్లలో ఇదే తొలిసారి. అంతేకాదు, వరుసగా ఐదు త్రైమాసికాలుగా కంపెనీ ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కాగా, క్యూ4లో సంస్థ ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 12.6 శాతానికి తగ్గింది.

### 1,770 కోట్ల డాలర్ల భారీ ఆర్డర్లు

క్యూ4లో కంపెనీకి 450 కోట్ల డాలర్ల భారీ కాంట్రాక్టులు దక్కగా.. 2023-24 మొత్తానికి ఈ విలువ ఆల్‌టైం రికార్డు స్థాయి 1,770 కోట్ల డాలర్లకు పెరిగిందని ఇన్ఫోసిస్ వెల్లడించింది. "క్లయింట్లకు తమపైన ఉన్న బలమైన నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని ఇన్ఫీ ఎండీ, సీఈఓ సలీల్ పరేఖ్ అన్నారు.

### డివిడెండ్ బొనాంజా

గత ఆర్థిక సంవత్సరానికి గాను ఇన్ఫీ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.20 తుది డివిడెండ్‌తో పాటు రూ.8 ప్రత్యేక డివిడెండ్‌ను సైతం ప్రకటించింది. ఇందుకు అర్హులైన వాటాదారులను మే 1న ఎంపిక చేసి, జూలై 1న చెల్లింపులు జరుపనున్నట్లు కంపెనీ వెల్లడించింది. గతంలో ప్రకటించిన రూ.35.5 డివిడెండ్‌తో కలిపి 2023-24కు గాను కంపెనీ చెల్లించే డివిడెండ్ మొత్తం రూ.63.5కు చేరుకోనుంది.

### ఏడీఆర్‌లు 8 శాతం డౌన్

ఈ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) ప్రకటించిన ఆదాయ వృద్ధి అంచనా నిరాశాజనకంగా ఉండటంతో న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రీ-మార్కెట్ ట్రేడింగ్‌లో ఇన్ఫోసిస్ అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్ (ఏడీఆర్) దాదాపు 8 శాతం వరకు క్షీణించాయి. 2024-25లో స్థిర కరెన్సీ ఆధారిత ఆదాయ వృద్ధి 1-3 శాతంగా ఉండవచ్చని కంపెనీ అంచనా వేసింది. అయితే, ఈసారి కంపెనీ ఆదాయ వృద్ధిని 2-6 శాతం స్థాయిలో అంచనా వేయవచ్చని భావించిన మార్కెట్ వర్గాలకు నిరాశే ఎదురైంది. గత ఆర్థిక సంవత్సరానికి (2023-24) తొలుత అంచనా వేసిన 4-7 శాతం ఆదాయ వృద్ధితో పోలిస్తే కంపెనీ ఈసారి అంచనాలను చాలా తగ్గించింది. అయితే, 2023-24 ఆదాయ వృద్ధి అంచనాను ప్రతి త్రైమాసికంలోనూ తగ్గిస్తూ వచ్చిన కంపెనీ.. క్యూ3 ఫలితాల ప్రకటన సందర్భంగా 1..5-2 శాతానికి కుదించింది. "2023-24 ఆర్థిక సంవత్సరం ఆదాయ వృద్ధితో పోలిస్తే 2024-25 ఆదాయ వృద్ధి అంచనా అధికమే అయినప్పటికీ వ్యత్యాసం చాలా స్వల్పం. ఇండస్ట్రీల వారీగా చూస్తే, ఆర్థిక సేవల రంగం ముఖచిత్రం ఈ ఆర్థిక సంవత్సరంలో మెరుగ్గా కన్పిస్తోంద"ని ఇన్ఫోసిస్ సీఈఓ పరేఖ్ అన్నారు.

### రూ.4,000 కోట్లకు జర్మన్ కంపెనీ కొనుగోలు

జర్మనీకి చెం దిన ఇన్-టెక్ కంపెనీలో 100 శాతం వాటాను 45 కోట్ల యూరోల (దాదాపు రూ.4,000 కోట్లు)కు కొనుగోలు చేయబోతున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఈ డీల్ పూర్తిగా నగదు రూపంలో జరగనుంది. ఇన్-టెక్ కంపెనీ ఈ-మొబిలిటీ, కనెక్టెడ్ అండ్ అటానమస్ డ్రైవింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆఫ్ రోడ్ వెహికిల్స్, రైల్ రోడ్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ఈ కొనుగోలు ప్రక్రి య పూర్తి కావచ్చని అంచనా. జర్మనీకి చెందిన దిగ్గజ వాహన కంపెనీలతో విస్తృత సంబంధాలు కలిగి ఉన్న ఇన్-టెక్ కొనుగోలు ఇన్ఫోసిసకు ఆటోమోటివ్ రంగంలో భవిష్యత్ తరం టెక్నాలజీ సేవలందించేందుకు దోహదపడనుంది. ఇన్-టెక్‌లో 2,200 మంది పనిచేస్తున్నారు. జర్మనీతో పాటు ఆస్ట్రియా, చైనా, యూకే, చెక్ రిపబ్లిక్, రొమేనియా, స్పెయిన్, ఇండియాలో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# 9.30 లక్షల కోట్లు ఫట్ వరుస లాభాలతో రికార్డుల్ని సృష్టించిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



ఇప్పుడు వరుస నష్టాలతో అల్లాడిపోతున్నాయి. నాలుగు రోజులుగా సూచీలు పతనం దిశగానే అడుగులు వేస్తుండటంతో లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. 9.30 లక్షల కోట్లు ఫట్నాలుగు రోజులుగాకరిగిపోతున్న మదుపరుల సంపదవరుస నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లుసెన్సెక్స్ 455, నిఫ్టీ 152 పాయింట్లు పతనం3 నిమిషాల్లోనే 319 పాయింట్లు దిగిన బీఎస్ఈ ప్రధాన సూచీముంబై, ఏప్రిల్ 18: వరుస లాభాలతో రికార్డుల్ని సృష్టించిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ఇప్పుడు వరుస నష్టాలతో అల్లాడిపోతున్నాయి. నాలుగు రోజులుగా సూచీలు పతనం దిశగానే అడుగులు వేస్తుండటంతో లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపద ఆవిరైపోయింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో నమోదైన సంస్థల మార్కెట్ విలువ గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో రూ.9,30,304.76 కోట్లు హరించుకుపోయింది. అంతకుముందు రూ.400 లక్షల కోట్లకుపైనే ఉండటం గమనార్హం. కానీ ఇప్పుడు రూ.3,92,89,048.31 కోట్లుగానే ఉన్నది. హెవీ వెయిట్ షేర్లతోపాటు మిడ్, స్మాల్‌క్యాప్ సూచీల్లోని షేర్లూ అమ్మకాల ఒత్తిడికి లోనవుతుండటంతో మార్కెట్లు నిలబడలేకపోతున్నాయి. ఈ క్రమంలోనే ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా అంతకంతకూ దిగజారిపోతున్నది.తీవ్ర ఒడిదొడుకులుమదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతుండటంతో సూచీలు వరుస నష్టాలకు లోనవుతున్నాయి. గురువారం బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 454.69 పాయింట్లు లేదా 0.62 శాతం పడిపోయి 72,488.99 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,107.38 పాయింట్లు కోల్పోవడం గమనార్హం. కాగా, మధ్యాహ్నం వేళ ఇన్వెస్టర్లు ఒక్కసారిగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో కేవలం 3 నిమిషాల్లోనే సెన్సెక్స్ ఏకంగా 319 పాయింట్లు దిగజారింది. 1:31 నిమిషాలకు 73,135.50 వద్ద ఉన్న సెన్సెక్స్.. 1:34 నిమిషాలకు 72,817.03 వద్దకు పడింది. మార్కెట్‌లో నెలకొన్న హెవీ సెల్లింగ్ ప్రెషర్‌కు ఇది అద్దం పడుతున్నది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 152.05 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణించి 22 వేల స్థాయికి దిగువన 21,995.85 వద్ద నిలిచింది. ట్రేడింగ్ సమయంలో గరిష్ఠ స్థాయి 22,326.50, కనిష్ఠ స్థాయి 21,961.70 మధ్య సూచీ ఊగిసలాడటం.. తీవ్ర ఒడిదొడుకులకు నిదర్శనంగా నిలుస్తున్నది.నెస్లే షేర్లు ధమాల్‌నెస్లే షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చిన్నారుల కోసం నెస్లే అమ్ముతున్న పాల ఉత్పత్తుల్లో చక్కెర స్థాయిలు మోతాదుకు మించి ఉన్నాయన్న వార్తలతో ఒక్కసారిగా అలజడి చెలరేగింది. ఈ నేపథ్యంలోనే ఒక్కరోజే 3 శాతానికిపైగా నెస్లే షేర్ విలువ క్షీణించింది. ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున షేర్లను వదిలించుకునే దిశగా వెళ్లారు. ఫలితంగా సంస్థ మార్కెట్ విలువ రూ.8,137.49 కోట్లు తగ్గి రూ.2,37,447.80 కోట్లకు పరిమితమైంది. బీఎస్ఈలో 3.31 శాతం దిగజారి రూ.2,462.75 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 5.40 శాతం పడిపోవడం గమనార్హం. అటు ఎన్ఎస్ఈలోనూ 2.94 శాతం పతనమై రూ.2,471 వద్ద ఉన్నది. అయితే గత ఐదేండ్లలో తమ బేబీ ఫుడ్ ఉత్పత్తుల్లో యాడెడ్ షుగర్స్‌ను 30 శాతం మేర తగ్గించామని నెస్లే ఇండియా చెప్తున్నది. ఇదిలావుంటే బ్యాంకింగ్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, చమురు-గ్యాస్, ఆటో, రియల్టీ, కమోడిటీస్ షేర్లలో సెల్లింగ్ ప్రెషర్ బాగా కనిపించింది. బీఎస్ఈ మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలూ 0.39 శాతం, 0.06 శాతం చొప్పున నష్టపోయాయి.

## స్పీకర్ లు లాంచ్! ప్రత్యేకతలేంటి. ధర వివరాలు




శాంసంగ్ సంస్థ బెంగళూరులో జరిగిన శాంసంగ్ అన్‌బాక్స్ మరియు డిస్కవర్ ఈవెంట్‌లో ఫోటో ఫ్రేమ్ మరియు స్పీకర్ గా వాడటానికి వీలుగా ఉండే కొత్త స్పీకర్‌ను బుధవారం విడుదల చేసింది.ఈ మ్యూజిక్ ఫ్రేమ్‌గా పిలువబడే పరికరంను స్వతంత్ర స్పీకర్‌గా లేదా టీవీ తో కలిపి ఉపయోగించుకోవచ్చు.బెంగళూరులో జరిగిన శాంసంగ్ అన్‌బాక్స్ మరియు డిస్కవర్ ఈవెంట్‌లో ఈ కొత్త స్పీకర్ ను లాంచ్ చేసారు. ఈ మ్యూజిక్ ఫ్రేమ్ ధర రూ. 29,990 గా ఉంది. అయితే ఈ పరికరం యొక్క ఖచ్చితమైన లభ్యతను శాంసంగ్ ఇంకా ప్రకటించలేదు. అయితే, సంస్థ యొక్క మరియు స్మార్ట్ టీవీలను ప్రీ-ఆర్డర్ చేసే వారు ఈ మ్యూజిక్ ఫ్రేమ్‌ను కాంప్లిమెంటరీ యూనిట్‌గా ఉచితంగా పొందవచ్చు.ఈ సంవత్సరం ప్రారంభంలో లాస్ వెగాస్‌లో జరిగిన వార్షిక కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో ఈ మ్యూజిక్ ఫ్రేమ్ మొదటిసారిగా పరిచయం చేసారు. ఈ పరికరం డిజిటల్ ఆర్ట్ మరియు చిత్రాలను ప్రదర్శించగల స్క్రీన్‌తో కూడిన స్పీకర్ మరియు స్టీరియో ప్రభావాన్ని సృష్టించడానికి బహుళ మ్యూజిక్ ఫ్రేమ్ పరికరాలను జతచేయవచ్చు.ఈ స్పీకర్ లు దాని స్వంత రిమోట్ కంట్రోల్‌తో రానప్పటికీ, వినియోగదారులు మ్యూజిక్ ఫ్రేమ్‌ను నియంత్రించడానికి అదే రిమోట్‌ను కూడా ఉపయోగించవచ్చు.ఇది గది అంతటా ధ్వనిని వ్యాప్తి చేయడానికి మూడు స్పీకర్లు మరియు వేవ్‌గైడ్‌ను కలిగి ఉంది. అదనంగా, %ు%-సింఫనీ టెక్నాలజీ ని కూడా కలిగి ఉంటుంది. ఈ స్పీకర్‌ను ఎంపిక చేసిన శాంసంగ్ స్మార్ట్ టీవీలతో జత చేయడం ద్వారా రెండు పరికరాల్లో ఆడియోను ఒకే సమయంలో ప్లే చేయడం ద్వారా మ్యూట్ చేయకుండా చేయవచ్చు.ఆప్టిమైజ్ చేయబడిన ఆడియో నాణ్యతను అందించడానికి ఈ స్పీకర్ టెక్నాలజీ ని ఉపయోగించి పరిసరాలను స్కాన్ చేయవచ్చు మరియు కొలవవచ్చు.ఈ చిన్న పరికరం ఆరు స్పీకర్లతో అమర్చబడింది మరియు మరియు డాల్బీ డిజిటల్ ప్లస్ వంటి టెక్నాలజీ లకు అనుకూలంగా ఉంటుంది. ఇది 120వరకు ధ్వనిని ఉత్పత్తి చేయగలదు. బ్లూటూత్ లేదా ని ఉపయోగించి మ్యూజిక్ ఫ్రేమ్‌ను స్మార్ట్‌ఫోన్ లేదా స్మార్ట్ టీవీకి కనెక్ట్ చేయవచ్చు.ఇది ఆప్టికల్-ఇన్ కనెక్టివిటీకి కూడా మద్దతు ఇస్తుంది. ఈ స్పీకర్ గూగుల్ అసిస్టెంట్ మరియు అలెక్సాతో కూడా పనిచేస్తుంది. ఇంకా, కి సపోర్ట్ చేస్తుంది.ఈ మ్యూజిక్ ఫ్రేమ్ స్మార్ట్‌థింగ్స్ డాంగిల్‌తో స్మార్ట్‌థింగ్స్ కు హబ్‌గా కూడా పని చేస్తుంది. ఇది వివిధ శామ్‌సంగ్ స్మార్ట్ హోమ్ పరికరాలను నియంత్రించడానికి మరియు పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది.గిజ్‌బాట్ తెలుగు వెబ్‌సైట్ గాడ్జెట్లు సహా ఇతర టెక్ న్యూస్‌కు సంబంధించిన ఆసక్తికరమైన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా వార్తల కోసం సోషల్ మీడియా ఖాతాలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌టెల్ 5విస్తరణ




ఆంధ్రప్రదేశ్‌లో గత ఆరు నెలల్లో 5 వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎయిర్‌టెల్ హైలైట్ చేసింది. తన నెట్‌వర్క్ విస్తరణ ప్రణాళిక ద్వారా తన సేవలను మొత్తం రాష్ట్రమంతటా సమర్థవంతంగా విస్తరించిందని, కస్టమర్‌లు 5ని స్వీకరించే ప్రక్రియను సులభతరం చేసిందని కంపెనీ పేర్కొంది. నెట్‌వర్క్ ద్వారా కవర్ చేయబడిన ల్యాండ్‌మార్క్ ప్రదేశాలుఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి, అమరావతి స్థూపం, తిరుమల తిరుపతి దేవస్థానం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు మరియు అరకు లోయ వంటి సుందరమైన పర్యాటక ప్రదేశాలు వంటి ఐకానిక్ నిర్మాణ అద్భుతాలను కవర్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ అంతటా తన 5 విస్తరణను కొనసాగిస్తున్నట్లు ఎయిర్‌టెల్ సూచించింది.ఆంధ్రప్రదేశ్ లో 7.9 మిలియన్ల మంది వినియోగదారుల మైలురాయిపై వ్యాఖ్యానిస్తూ, భారతి ఎయిర్‌టెల్, "ఆంధ్రప్రదేశ్‌లో 5ని విస్తృతంగా స్వీకరించడానికి అవసరమైన నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను నిర్మించడంలో మేము గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాము. అపరిమిత 5 సేవల యొక్క శక్తిని ఆస్వాదించడానికి అప్‌గ్రేడ్ చేసిన మా విలువైన వినియోగదారులకు మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు ట్రూకాలర్ కొత్త టూల్ విడుదల..!




భారత్‌లో ఫోన్ వినియోగదారులు ఎక్కువగా స్పామ్ కాల్స్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ట్రూకాలర్ సరికొత్త టూల్‌ను లాంచ్ చేసింది.ఈ మేరకు వేదికగా సంస్థ అధికారిక ప్రకటన చేసింది. భారీ స్థాయిలో స్పామ్ కాల్‌ను గుర్తిస్తుందని సంస్థ వెల్లడించింది.ఈ స్పామ్ టూల్ విడుదల సందర్భంగా ట్రూకాలర్ సహ వ్యవస్థాపకుడు అలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో తమ వినియోగదారుల కోసం దీన్ని రూపొందించినట్లు చెప్పారు. తన వినియోగదారుల రక్షణ కోసం నిర్దేశిత లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. మరింత మెరుగ్గా ఈ కొత్త టూల్ స్పామ్ కాల్స్‌ను నియంత్రిస్తుందని చెప్పారు.దీంతోపాటు ట్రూకాలర్ ఇటీవలే ట్రూకాలర్ ఫర్ వెబ్ సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. యూజర్లు మరింత సౌకర్యవంతంగా ఈ ట్రూకాలర్ సేవలను వినియోగించుకొనేందుకు ఈ సర్వీసులను ప్రారంభించినట్లు సంస్థ తెలిపింది. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ యూజర్లను మాత్రమే ఈ వెబ్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.అన్ని విండోస్, బ్రౌజర్లలోనూ ట్రూకాలర్ వెబ్ పనిచేస్తుందని సంస్థ వెల్లడించింది. దీని ద్వారా మెసెజ్‌లను పంపడం, రిసీవ్ చేసుకోవచ్చు. అయితే ఇందుకోసం ఫోన్ నంబర్‌ను లింక్ చేయాల్సి ఉంటుంది. ఫోన్ నంబర్‌ను లింక్ చేశాక.. ట్రూకాలర్ వినియోగదారుల బిజినెస్ మెసెజ్‌లు, ఇన్‌స్టంట్ మెసేజ్‌లు, మెసేజ్‌లను చూసేందుకు వీలుంటుంది. దీంతోపాటు 100 వరకు డేటాను బదిలీ చేసుకోవచ్చు.సైబర్ మోసాలు, ఆన్‌లైన్ నేరాలు భారత్‌లో రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో 2024 లో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వానికి కీలక సిఫార్సులు చేసింది. ఎవరు ఫోన్ చేసిన వారి పేరు మొబైల్ డిస్‌ప్లేపైన కనిపించేలా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సప్లిమెంటరీ సర్వీసులను అన్ని టెలికాం సంస్థలు తమ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ట్రాయ్ సిఫార్సు చేసింది.ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకున్న వారి పేర్లు మాత్రమే వారు కాలింగ్ చేసినప్పుడు డిస్‌ప్లే పైన కనిపిస్తున్నాయి. థర్డ్ పార్టీ యాప్‌లు వినియోగిస్తున్నట్లయితే క్లౌడ్ సోర్స్ ఆధారిత వివరాలు కనిపిస్తున్నాయి. టెలికాం నియంత్రణ సంస్థ సిఫార్సులు అమల్లోకి వస్తే ఎవరూ ఫోన్ చేసినా వారి వివరాలు వెల్లడి అవుతాయి. పంచుకోగలరు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com